

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -14 పేజీలు - 08 వెల - 06/- శనివారం 26 ఏప్రిల్ 2025


# కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

## - ప్రధాని మోడీతో సీఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ,**ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) :



పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకు నే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటు ందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అన్నారు. శు క్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖు స్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖు స్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నా రు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

# రణం తప్పదా....

## భారత్ పాకిస్థాన్... ఎవరి బలం ఎంత?





**పహల్గామ్ దాడితో భారత్, పాక్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి**

**గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదికలో ఆసక్తికర అంశాలు**

**ఆయుధ సంపత్తిలో పాక్ పై భారత్ దే పైచేయి**



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి నిలిచింది. 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను, వారి మూలాలను నిర్మూలించేందుకు భారత్ సైనిక చర్యకు దిగే అవకాశాలు కూడా ఉన్నాయి అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో... ప్రపంచ దేశాల సైనిక శక్తిని అంచనా వేసే గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదిక, భారత్ మరియు పాకిస్థాన్ దేశాల మధ్య సైనిక సామర్థ్యంలో ఉన్న వ్యత్యాసాలను స్పష్టంగా వెల్లడించింది.

# పాక్ పౌరుల జాబితా పంపండి

- రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు.

**భద్రతా బలగాల అతి పెద్ద ఆపరేషన్...**

# మావోయిస్టుల సంచలన లేఖ

- మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేశ్ పేరిట ప్రకటన విడుదల
- కర్రెగుట్టలో కొనసాగుతున్న కూంబింగ్ ఆపేయాలని విజ్ఞప్తి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు రావాలన్న రూపేశ్



2లో

## మోదీ, చంద్రబాబు నాయకత్వంలో

# మరింత అభివృద్ధి

**పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్**

**సొంత నియోజకవర్గంపై పవన్ కల్యాణ్ దృష్టి**

**30 పడకల ఆసుపత్రిని మరింత అప్ గ్రేడ్**

పిఠాపురం ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) :

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, పిఠాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ చేపట్టిన నిర్మాణ పనులకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా హాజరయ్యారు.



# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



**శ్రీనగర్,**ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) : పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవా దాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత



2లో



# రేవంత్ రెడ్డి శాంతి ర్యాలీ....

## పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ

2లో

- జమ్మూకశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిరసన
- తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజా వద్ద శాంతి ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ
- పీపుల్స్ ప్లాజా నుంచి ట్యాంక్ బండ్ పై ఇందిరా గాంధీ విగ్రహం వరకు ప్రదర్శన
- ఏఐసీసీ పిలుపు మేరకు దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఈ కార్యక్రమం

# సీఐడీ కస్టడీకి మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు



బాలీవుడ్ నటి కాదంబరి జత్వానీని వేధింపులకు గురిచేసిన కేసులో మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులును పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా ఉన్న పీఎస్ఆర్ ను తమ కస్టడీకి అప్పగించాలంటూ సీఐడీ అధికారులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సీఐడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ పై కోర్టు సానుకూలంగా స్పందించింది. పీఎస్ఆర్ ను మూడు రోజుల కస్టడీకి అప్పగిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు కస్టడీకి అనుమతించింది.పీఎస్ఆర్ ను సీఐడీ అధికారులు మంగళవారం అరెస్ట్ చేసి బుధవారం ఉదయం విజయవాడ కోర్టులో ప్రవేశపెట్టారు. నటి వేధింపుల కేసులో పీఎస్ఆర్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. పీఎస్ఆర్ ఆంజనేయులును రిమాండ్‌కు ఇవ్వాలని సీఐడీ తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. ముంబై నటి వేధింపుల కేసులో సాక్ష్యాలు తారుమారు చేసేందుకు పీఎస్ఆర్ ప్రయత్నించారని కోర్టుకు తెలిపారు. నటి వేధింపుల వెనుక ప్రణాళిక అంతా పీఆర్ఎస్ దే అని విశాల్ గున్నీ వాంగ్మూలం ఇచ్చారని తెలిపారు. విశాల్ గున్నీతోపాటు నాటి విజయవాడ సీపీ కాంతిరాణాను సీఎంఓకు పీఎస్ఆర్ పిలిపించారని ముంబై నటిపై తప్పుడు కేసు పెట్టి 42 రోజులు జైలులో ఉంచారని చెప్పారు. దీనిపై గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందని కోర్టుకు వివరణ ఇచ్చారు.

# మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

**ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

**మైనారిటీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన గత ప్రభుత్వం**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ను ప్రారంభించిన మంత్రి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**



**అమరావతి ఏప్రిల్ 25( రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ సమావేశపు భవనంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియకు సంబంధించి ఆన్లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం( ఓబిఎంఎంఎస్ ) వెబ్ సైట్ ను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి వరకు, దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రుల సారధ్యంలో రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. వేలాది మసీదులు, దర్గాలు, కబరస్థాన్లు, చర్చిలు తదితర మైనారిటీ ప్రాధాన్యత నిర్మాణాలకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన ఘనత తమదేనని పేర్కొన్నారు.గతంలో తమ ప్రభుత్వం మంజూరు చేసిన మైనారిటీ సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా ఐదేళ్ల గత ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య ధోరణితో మైనారిటీలను చిన్నచూపు చూసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము ఇచ్చిన హామీల మేరకు మైనారిటీల సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా కార్యాచరణతో కూడిన చర్యలను చేపట్టడం జరిగిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్లు, పాస్టర్లకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం చెల్లింపులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసి వారి వారి బ్యాంకు ఖాతాల్లో ఆన్లైన్ ద్వారా నేరుగా జమ చేసినామని, మైనార్టీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసిందే తప్ప, వారి సంక్షేమం కోసం పైసా విదిల్చలేదని మంత్రి ధ్వజమెత్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మైనార్టీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాలను కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్లో రూ. 169.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇన్దుకు దాదాపు సమానంగా రూ. 173.02 కోర్టు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, మొత్తం రూ.342.52 కోట్లు అర్హులైన మైనారిటీల స్వయం ఉపాధికి ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ మరియు ఉపాధి కోసం అదనంగా మరో రూ. 24 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అర్హులైన వారంతా ఆర్థిక అభివృద్ధి సాధన కోసం ఉపాధి రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

### ఓబిఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోండి

**- మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్**

మైనారిటీల స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రుణ సౌకర్యాన్ని పొందేందుకు ఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ను ఉపయోగించుకొని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ మే 25 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. మండల స్థాయి, పురపాలక స్థాయి స్క్రీనింగ్, సెలక్షన్ కమిటీలు ఎంపిక చేసిన తర్వాత సదరు బ్యాంకుల్లో లబ్ధిదారుడికి రెండు బ్యాంక్ ఖాతాలు, నాన్ ఆపరేటివ్ ఎస్ బి అకౌంటు, జీరో బ్యాలెన్స్ లోన్ అకౌంట్ తెరువపడతాయని అన్నారు. జిల్లాల వారీగా ఆయా జిల్లాల కలెక్టర్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన అనంతరం రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్లు రుణాలు విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రుణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాక వాటికి జియో ట్యాగింగ్ కూడా చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏ ఒక్కరికి రుణం మంజూరు చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 20,833 మందికి స్వయం ఉపాధి రుణాలు ఇస్తున్నామని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ముస్తాక్ అహ్మద్ కోరారు.

# రణం తప్పదా ...

(మొదటి పేజీ తరువాయి)

ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ సైనిక శక్తి ర్యాంకింగ్స్లో భారత్ నాలుగో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ పన్నెండో స్థానంలో నిలిచింది. ఇరు దేశాల మధ్య మానవ వనరులు, వైమానిక, భూతల, నౌకాదళ బలాల్లో గణనీయమైన తేడాలు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

గ్లోబల్ ఫైర్పవర్ ఇండెక్స్ 2025 నివేదిక ప్రకారం, భారత్ పవర్ ఇండెక్స్ స్కోరు 0.1184 కాగా, పాకిస్థాన్ స్కోరు 0.2513గా నమోదైంది. తక్కువ స్కోరు అధిక సైనిక సామర్థ్యాన్ని సూచిస్తుంది.

**మానవ వనరులు**

సైనిక సిబ్బంది విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. సుమారు 140 కోట్ల జనాభా కలిగిన భారత్లో 14,55,550 మంది క్రియాశీలక సైనికులు ఉండగా, 11,55,000 మంది రిజర్వ్ సిబ్బంది, 25,27,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నాయి. మరోవైపు, దాదాపు 25 కోట్ల జనాభా కలిగిన పాకిస్థాన్లో 6,54,000 మంది క్రియాశీలక సైనికులు, 5,50,000 మంది రిజర్వ్ సిబ్బంది, 5,00,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

**వైమానిక దళ బలాబలాలు**

వైమానిక శక్తిలోనూ భారత్ గణనీయమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. భారత్ వద్ద మొత్తం 2,229 విమానాలు ఉండగా, పాకిస్థాన్ వద్ద 1,399 విమానాలు ఉన్నాయి. కీలకమైన యుద్ధ విమానాల సంఖ్యలో భారత్ (513)... పాకిస్థాన్ (328) కంటే ముందుంది. అలాగే, భారత్ వద్ద 80 ఎటాక్ హెలికాప్టర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద 57 ఉన్నాయని నివేదిక తెలిపింది.

**భూతల సైనిక శక్తి**

భూతల దళాల సామర్థ్యాన్ని పరిశీలిస్తే, భారత్ వద్ద 4,201 యుద్ధ ట్యాంకులు ఉండగా, పాకిస్థాన్ వద్ద 2,627 ట్యాంకులు ఉన్నాయి. ఆర్మర్డ్ వాహనాల సంఖ్యలో భారత్ (1,48,594)... పాకిస్థాన్ (17,516) కన్నా చాలా ముందుంది. అయితే, మొబైల్ రాకెట్ వ్యవస్థల విషయంలో పాకిస్థాన్ (600)... భారత్ (264) కంటే ఎక్కువ సంఖ్యను కలిగి ఉన్నట్లు గణాంకాలు చూపుతున్నాయి.

**నౌకాదళ సామర్థ్యం**



నౌకాదళ బలం విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యాన్ని కలిగి ఉంది. భారత్ వద్ద మొత్తం 293 నౌకాదళ ఆస్తులు (%ఖుంంవ్ం%) ఉండగా, పాకిస్థాన్ వద్ద 121 ఉన్నాయి. ముఖ్యంగా, భారత్ రెండు విమాన వాహక నౌకలను (%ూఱతీఎతీఖుట్ ఖుతీతీఱవతీం%) కలిగి ఉండగా, పాకిస్థాన్ వద్ద ఒక్కటి కూడా లేదు. జలాంతర్గాముల (%ూబఎఖుతీఱఅవం%) సంఖ్యలో భారత్ (18) పాకిస్థాన్ (8) కన్నా ముందుంది. అలాగే, భారత్ వద్ద 13 డిస్ట్రాయర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద అవి లేవని నివేదిక వెల్లడించింది.

**రక్షణ బడ్జెట్ వ్యత్యాసం**

రక్షణ రంగంపై చేసే ఖర్చులో ఇరు దేశాల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. భారత్ వార్షిక రక్షణ బడ్జెట్ సుమారు 75 బిలియన్ డాలర్లు కాగా, పాకిస్థాన్ రక్షణ బడ్జెట్ 7.64 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ గణాంకాలు సైనిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో వనరుల లభ్యతలో ఉన్న తేడాను సూచిస్తున్నాయి.

# విజయవాడలో జనసేన మానవహారం



**విజయవాడ**ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) : జమ్ముకశ్మీర్లో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు చంపడం అత్యంత దుర్మార్గమని ఏపీ పౌర సరఫరాలశాఖ మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ- ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ జనసేన ఆధ్వర్యంలో విజయవాడలోని పాత బస్టాండ్ కూడలి వద్ద నిర్వహించిన మానవహారంలో మాజీ మంత్రి సామినేని ఉదయభానుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు మేరకు మూడు రోజుల పాటు- నిరసన కార్యక్రమాలు చేపట్టామని మనోహర్ చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు తామంతా అండగా ఉంటామన్నారు. ఎంతటి బాధ ఉన్నా ఇలాంటి ఘటనలు జరిగిన సమయంలో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కావలిలో జనసేన నేత మధుసూదన రావు భౌతికకాయాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారని నాదెండ్ల పేర్కొన్నారు. జరిగిన దుర్ఘటన గురించి ఆయన భార్య చెబుతుంటే కన్నీరు ఆగలేదన్నారు. ఈ సమయంలో భారత పౌరులంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అండగా నిలవాలన్నారు. జనసేన పక్షాన కొవ్వొత్తుల ర్యాలీ, మౌన దీక్షలు, ఇవాళ మానవహారం నిర్వహించామని మనోహర్ వెల్లడించారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు, కుల, మతాలు చూడవద్దని, భారతీయులుగా మనవాళ్లకు అండగా నిలవాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు జనసేన పక్షాన కూడా సాయం చేసే ఆలోచనలో ఉన్నట్లు- తెలిపారు.

## నేడు శ్రీకాకుళంలో చంద్రబాబు పర్యటన

**శ్రీకాకుళం**ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) : శ్రీకాకుళం జిల్లాలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో 'మత్స్యకారులకు చేయూత' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సముద్రంలో వేటకు విరామం సమయంలో మత్స్యకార కుటు-ంబాలకు ఆర్థిక సాయం కింద రూ. 20వేలు చొప్పున అందించనున్నారు. దీని ద్వారా 1,29,178 కుటు-ంబాలకు లబ్ధి చేకూరనుంది. ఈ మేరకు ప్రభుత్వం రూ.258 కోట్లు- ఖర్చు చేయనుంది. మధ్యాహ్నం 12.10 గంటలకు సీఎం చంద్రబాబు బుడగట్లపాలెంలోని అమ్మవారిని దర్శనం చేసుకుంటారు. అనంతరం మత్స్యకారులతో ముచ్చటిస్తారు. ఆ తర్వాత 1.50గంటలకు గ్రామంలో ఏర్పాటు- చేసిన ప్రజావేదిక సభకు చేరుకొని మత్స్యకారుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 500 మంది కూటమి కార్యకర్తలతో సమావేశమవుతారు.

# జగన్ హయాం కన్నా మిన్నగా అప్పులు: మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు

**అమరావతి**ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) : కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చారు.. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ప్రచారం చేశారు.. కలెక్టర్ కార్యాలయాలు కూడా తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు.. ఇప్పుడు, చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు.. ప్రపంచ ఆర్థిక వేత్తలకు కూడా చంద్రబాబు పాఠాలు చెబుతారని చెప్పారు.. చంద్రబాబును సీఎంని చేస్తే ఆయన సంపద సృష్టిస్తారు.. జగన్ చేసిన అప్పులు కూడా తీరుస్తారని డబ్బాలు కొట్టారు.. ఆయనకు వత్తాసు పలికే పవన్ మాటలు నమ్మి ప్రజలు ఓటేశారు.. ఇప్పుడు తలకు మించిన అప్పులు చేస్తున్నారు అని పేర్ని నాని తెలిపారు. ఇక, కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేస్తున్నారని వైసీపీ నేత పేర్నినాని తెలిపారు. మంత్రిగా ఎవరున్నా పద్దతి ప్రకారం అప్పులు తీసుకుంటారు.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత బరితెగించి అప్పులు చేయటం లేదు.. బిల్డపు బాబాయ్ చంద్రబాబు, చిన్న బిల్డప్ బాబాయ్ పవన్ కళ్యాణ్ ఎన్నో కథలు చెప్పారు.. అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తానని చెప్పారు.. రాష్ట్రం అంటే అమరావతి మాత్రమే అన్నట్లు-గా లక్ష కోట్లు- ఖర్చు చేస్తున్నారు.. తగుదునమ్మా అన్నట్లు-గా మరో 44 వేల ఎకరాలు భూములు తీసుకుంటు-న్నారు.. అసలు రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటు-న్నారు అని ప్రశ్నించారు. మోసపూరిత మాటలతో ఓట్లు- వేయించుకుని మీ సంపద పెంచుకుంటున్నారు.. ఇవాళ చూస్తే చంద్రబాబు ఆస్తులు పెరిగాయి.. స్పెషల్ ఫ్లైట్లో తిరుగుతున్నారు.. డిప్యూటీ- సీఎం విమానాలు, హెలిక్రాఫ్టర్లలో తిరుగుతున్నారంటూ పేర్నినాని మండిపడ్డారు. ఇక, జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు 3.32 లక్షల కోట్లు- అని మాజీ మంత్రి పేర్నినాని అన్నారు. సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ- సీఎం ఆధ్వర్యంలో ఏర్పా-టైన ప్రభుత్వం సరాసరి అప్పులు 1.03 లక్షల కోట్లు- చేసింద న్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పు 40 వేల కోట్లు-.. జగన్ తెచ్చిన అప్పుల్లో 2.70 లక్షల కోట్లు- డీబీటీ-ల ద్వారా ప్రజలకు ఇచ్చారు.. జగన్ చేసిన అప్పులకు లెక్కుంది.. ఏడాది కూడా తిరక్కముందే 1.47 లక్షల కోట్లు అప్పులు చేసి ఏం చేశారు అని ప్రశ్నించారు. ఇక, చంద్రబాబు వాళ్ల అబ్బాయి లోకేష్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు.. హామీలు అడిగితే భయం వేస్తుంది అని చెబుతారు.. ఇప్పుడేమో చెవిలో చెప్పాలి అంటున్నారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం ఈ అభివృద్ధి ప్రస్థానంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం" అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.పిఠాపురంలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి స్థాయిని పెంచుతున్నామని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి శాంతి ర్యాలీ....

## పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ

జమ్ముకశ్మీర్లోని పహల్గామ్ సమీపంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా హైదరాబాద్లో శాంతి ర్యాలీ జరిగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులతో పాటు మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఈ ర్యాలీలో పాల్గొని ఉగ్రవాద చర్యలను ఖండించారు.ఈ శాంతి ప్రదర్శన పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమై ట్యాంక్బండ్పై ఉన్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో బాధితులకు సంఘీభావం తెలపాలని, ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో ఏఐసీసీ ముఖ్య నేతలు సమావేశమై చర్చించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, డివిజన్ కేంద్రాల్లో శాంతియుత నిరసనలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఇచ్చిన పిలుపులో భాగంగానే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ శాంతి ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. కాగా, ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం వద్ద కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు జాతీయ నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

## భద్రతా బలగాల అతి పెద్ద ఆపరేషన్... మావోయిస్టుల సంచలన లేఖ

మావోయిస్టుల నుంచి సంచలన లేఖ విడుదలైంది. తెలంగాణ-ఛత్తీస్గఢ్ సరిహద్దులో కొనసాగుతున్న కూంబింగ్ను వెంటనే నిలిపివేయాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు బస్తర్ ఇన్ఛార్జ్ రూపేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఛత్తీస్గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. కర్రెగట్ట, నాడ్పల్లి, పూజారి కాంకేర్ అటవీ ప్రాంతాల్లోని 'మావోయిస్టు బెటాలియన్ నెం.1' స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ కొనసాగుతోంది.ఈ స్థావరంలోనే మావోయిస్టు కేంద్ర కమిటీ నేతలు, కీలక కమాండర్లు ఉన్నట్టు భద్రత బలగాలు భావిస్తున్నాయి. దాదాపు 10 వేల మంది సుశిక్షితులైన కమాండోలు ఈ స్థావరం దిశగా దూసుకుపోతున్నారు. మావోయిస్టులను ఏరిపారేసే కార్యాచరణలో చరిత్రలోనే ఇది అతి పెద్ద ఆపరేషన్ అని కేంద్రం చెబుతోంది.

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

**బెంగళూరు,**ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) : : ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూ రులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదా బాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్గా సేవలు అందించారు. జెఎన్యూ ఛాన్సలర్గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు- కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్కు అడుగులు పడ్డాయి. జేఎన్యూ ఛాన్సలర్గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్కు డైరెక్టర్గా పనిచేశారు.

# డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా డా. పి. చంద్రశేఖర్ నియామకం..

## వైద్య రంగంలో కర్నూలు ఖ్యాతినీ పెంచిన ఘనత ఆయనదే...



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25)**
కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం ప్యాలకుర్తి గ్రామానికి చెందిన లక్ష్మణ్ దాస్ యాదవ్, సావిత్రమ్మ దంపతుల కుమారుడు డా. పి. చంద్ర శేఖర్ 1987లో చిత్తూరు జిల్లా శ్రీ రంగరాజా పురం గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా చేరారు.. అక్కడ మంచి పేరు సంపాదించారు. ఆ తరువాత ఎస్వీ ఎంసి , తిరుపతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఏడేళ్లు విధులు నిర్వర్తించారు. ఆ తరువాత కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, అసోసియేట్ ప్రొఫెసర్, సూపరింటెండెంట్, ఏడిఎంఈ, కర్నూలు మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ గా విధులను విజయవంతంగా పూర్తి చేసిన ఆయన 2023లో పదవీ విరమణ పొందారు.ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధిలో తన మార్క్ వేసుకున్నాడు. వైద్యరంగంలో అత్యుత్తమ సేవలు అందించి వేలాది మంది గుండె హృద్రోగులకు ప్రాణదాతగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సభ్యులు, కర్నూలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు.
వైద్య రంగంలో 38 ఏళ్ల అనుభవంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న డా. పి. చంద్రశేఖర్ కు విజయాలు అపజయాలు ఎదురైన సందర్భంలోనూ. సమయానుకూలంగా సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ.. అందరి మన్ననలు పొందాడు. కర్నూలు వైద్యుడిగా సక్సెస్ ఫుల్ డాక్టర్ గా పేరుగాంచారు.
ప్రజా వైద్య సేవలు నిరంతరం కృషి చేశారు
ప్రస్తుతం కార్డియాలజి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. పేద వాడికి కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందాలన్న కసితోనే%ొ% వైద్యవృత్తిని ఎంపిక చేసుకున్నారు కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్‌గా చేరినప్పటి నుంచి ప్రజలకు సేవ దృక్పథంతో వైద్య సేవలు అందించారు. ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి గుండె సమస్యలతో వచ్చే రోగులకు ఉమ్మడి హోదాలో లక్షల మందికి ప్రాణదాతగా నిలిచారు. లక్ష్యం సాధించారు.
వైద్యసేవ లోని వివిధ శాస్త్రవేత్తలను భావితరాల వైద్యరంగం స్ఫూర్తిగా స్మరించుకోవాలన్న ఉద్దేశ్యంతో కర్నూలు సర్వజన ఆసుపత్రి, వైద్య కళాశాలలో దాదాపు 20 కి పైగా విగ్రహాలను ఆవిష్కరింపజేశారు. 2020లో రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ చేతుల మీదుగా డా. అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరింపజేశారు. ఆ తరువాత డా. చంద్రశేఖర్ ను రాష్ట్ర గవర్నర్ అభినందించారు
1997లో కర్నూలు ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు స్వీకరించిన నాటి నుంచి ఆసుపత్రిలో అభివృద్ధి పరుగులు తీసింది. నిత్యం ఆసుపత్రి అభివృద్ధి వైపు ఆలోచించే డా. చంద్రశేఖర్ 2000వ సంవత్సరంలో ఐసీసీయూను అందించారు. ఇప్పటికీ ఆ విభాగం సక్సెస్ ఫుల్ గా నడుస్తోంది. అదనంగా ఆ విభాగంలోనే క్యాథలాక్ యూనిట్ ఏర్పాటు చేశారు.. రోగులకు యాంజియోగ్రామ్‌లు, యాంజియో ప్లాస్టిలు స్టంట్స్ వేశారు. అదేవిధంగా శిథిలమై%ొ% మూలనపడిన కార్డియో థొరాసిక్ విభాగాన్ని ఆధునికరించారు ప్రస్తుతం అందులో గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా కొనసాగుతున్నాయి.

### అలుపెరగని.. ప్రయాణం..
కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రెండేళ్లపాటు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించిన ఆయన%ొ% వైద్య సేవతోపాటు ఆసుపత్రి అభివృద్ధి శరవేగంగా చేశారు. ఆరు జిల్లాల ప్రజలకు వైద్య సేవలు అందించే కర్నూలు జీజీహెచ్‌లో 350 కిలోల వాట్ల విద్యుత్ జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. పాత భవనాలకు మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకొచ్చారు.

### అత్యాధునిక టెక్నాలజీతో ధన్వంతరి హాల్
పరిపాలన అవసరమైన సెమినార్ హాల్‌గా ఉపయోగపడుతున్న ధన్వంతరి హాల్‌ను అత్యాధునిక టెక్నాలిజీతో ఏర్పాటు చేశారు. అదనంగా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ను ఆధునికీకరించి%ొ% చిరుద్యోగులు సైతం ఇంజనీరింగ్ స్థాయిలో విధులు నిర్వర్తించేలా సెంట్రల్ ఏసీని అమర్చారు.

### ప్రిన్సిపల్గా.. ముద్ర
కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన డా. చంద్రశేఖర్ %ొ% తనదైన శైలిలో అభివృద్ధి చేశారు. ఆయన హయంలో సువర్ణయుగం వచ్చిందంటూ అప్పట్లో మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, విద్యార్థులు, ప్రజలు అభిప్రాయపడ్డారు. మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఆధునికీకరించబడింది. అని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలోని గ్యాస్ ఎంట్రాలజి విభాగాన్ని ఐసీయూతో ఆధునికీకరించారు. అదేవిధంగా సెంట్రల్ ల్యాబ్ను అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేశారు
కళాశాల ఆవరణలో విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బంది భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

### కర్నూలు హార్ట్ ఫౌండేషన్
ప్రజాప్రతినిధులుదాతల సహకారంతో కర్నూలు హార్ట్ హెల్త్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కీర్తి డా. చంద్రశేఖర్ దే. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో.. ఎక్కడా లేనివిధంగా ప్రతి నెలా వైద్యం, వ్యాధులు వాటిపై అవగాహన కల్పిస్తున్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. కర్నూలు హెల్త్ క్లబ్‌ను ఏర్పాటు చేసిన డా. చంద్రశేఖర్ .. అందులోనే జిమ్, యోగా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

### ఆయన చేసిన సేవలకు.. పురస్కారం..
ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, రాయచూరు, మహారాష్ట్ర నుంచి వచ్చే గుండె హృద్రోగులకు... మెరుగైన..శరవేగంగా వైద్య చికిత్సలు చేసి... ప్రాణదాతగా నిలిచిన కార్డియాలజిస్ట్ డా. చంద్రశేఖర్‌కు రెండు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు వచ్చాయి. 2023 జూలైలో నేషనల్ డాక్టర్స్ డే సెలబ్రేషన్‌లో భాగంగా హైదరాబాద్ హైటెక్స్‌లో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లభించింది. అదేవిధంగా ఏపీసీఐ ఆధ్వర్యంలో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును బహుకరించారు. రెండు లైఫ్ టైం అవార్డులు అందుకున్న ఘనత ఆయనకే దక్కింది

### డా. చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం..
కరోనా వ్యాధి మొదటి వేవ్‌లో ప్రజలకు అందించిన సేవలకుగాను కర్నూలు సర్వజన వైద్యశాలలోని కార్డియాలజి విభాగాధిపతి డా. చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం లభించింది. ఆయనకు సర్టిఫికెట్ ఆఫ్ కమిట్‌మెంట్ అవార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అందించింది. కరోనా విపత్కర సమయంలో వైరస్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా ఎంతో ధైర్యంగా వైద్యం అందించారని సంస్థ ప్రతినిధులు కొనియాడిన విషయం తెలిసిందే.
కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించి%ొ%. లక్షల మంది పేదల గుండెకు వైద్య చికిత్సలు చేసి.. సక్సెస్ డాక్టర్ గా%ొ% ప్రజా వైద్యుడిగా గుర్తింపు పొందిన డా. చంద్రశేఖర్ కు రాష్ట్ర ప్రభుత్వం అరుదైన గౌరవం ఇచ్చిందని చెప్పవచ్చు. విజయాలు ఆయనకు కొత్తేవి కాక పోయినా%ొ% డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ గా తనకు అవకాశం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, సీఎం చంద్ర బాబు నాయుడుకు, విద్యా, ఐటి శాఖ మంత్రి లోకేష్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. సత్య కుమార్ యాదవ్ కు ఈ సందర్భంగా డా. చంద్రశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా యం.మద్దులేటి





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్)**కర్నూలు,జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కర్నూలు మండలం ఉల్చాల గ్రామానికి చెందిన యం.మద్దులేటి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ చెంబరులో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ని గౌరవ పూర్వకంగా కలిసారు.బడుగు వర్గాలకు సేవ చేస్తున్న నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ ఎస్టీ కమిటీ సభ్యునిగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# దళిత బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబు.

## :తెలుగుదేశం ప్రభుత్వంలోనే దళితుల అభివృద్ధి సాధ్యం

## : నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య





**నందికొట్కూరు, ఏప్రిల్ 25, (రిపబ్లిక్ న్యూస్) :** దళితజాతికి సహాయం చేసిన వారికి ఎప్పటికి అండదండగా ఉండాలని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య పేర్కొన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలుగుదేశం ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసిన నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో దళితులపై దాడులు, మృత దేహాలను డోర్ డెలివరీ చేసి అరాచక పాలన సాగించారన్నారు. దళితులను ఊచ కోత కోసిన చరిత్ర మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాదే అన్నారు. దళితుల సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మల్లించి దోచుకుతిన్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. దళితుల సంక్షేమం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. అనంతరం మాదిగ ఉద్యోగులు ఎమ్మెల్యే జయసూర్యను దుశ్శాలువ వేసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ సుబ్రమణ్యం శర్మ, గోరుకల్లు డ్యామ్ ఈ ఈ శుభ కుమార్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఈ ఈ రాజన్ బాబు, హెచ్ ఎన్ ఎస్ ఎస్ డి ఈ ఈ లు చంద్రశేఖర్, తిమ్మయ్య, జె ఈ ఈ లు వీరమ్మ, మనోహర్,చిన్న రాజా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్. బీఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పై దళితుల మధ్య స్థల వివాదం

**కర్నూ లు ప్రతినిధి ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్)**



కే. మార్కాపురం గ్రావిమంలో డాక్టర్. బీఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో స్వల్ప స్థల వివాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని దళితులు నిర్ణయం తీసుకున్నారు. విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేయాలన్న విషయంలో ఎస్సీ కాలనీ వాసుల మధ్య ఏకాభిప్రాయం కలగలేదు. ఇరవై సంవత్సరాల నుంచి చిన్న బంకు వేసుకొని జీవనం సాగిస్తున్న గిడ్డయ్య కు చెందిన బంకు ఉన్న స్థలంలోనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కొందరు పట్టుపట్టారని గిడ్డయ్య భార్య ఈశ్వరమ్మ వారి బంధువులు తెలిపారు. బంకు తీసివేస్తే తాము జీవనోపాధి కొల్పోతామని అనుకూలంగా ఉన్న వేరే చోట అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఈశ్వరమ్మ కోరారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి తాము వ్యతిరేకం కాదని వారు తెలిపారు. అధికారులు చోరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలోమాజీ సర్పంచ్.కళ్లు పెద్ద అయ్యన్న,.కొమ్ము పెద్ద పక్కిరన్న,%=%. నాగేశ్వరరావు, కళ్లు సురేంద్ర.అకేపోగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలి

## జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలి -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎల్డిఎం ను ఆదేశించారు..శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులకు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం అభినందనీయమన్నారు.. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద వచ్చిన దరఖాస్తులకు సంబంధించి రుణాల మంజూరు వివరాలను రాష్ట్ర స్థాయి నుండి ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం, ఎల్డిఎం ను ఆదేశించారు... ఉల్లి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను గుర్తించి పరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు.. ఈ అంశం పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు.. . జిల్లాలో ఉల్లి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వారు ముందుకు రావాలని పత్రికా ప్రకటన ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... పరిశ్రమల శాఖ జిఎం, ఎల్డిఎం లు సమన్వయం తో పనిచేసి జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు...ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కి నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు ఎంత వరకు వచ్చాయని ఏపీఐఐసీ జడ్ఎం ను అడిగి తెలుసుకున్నారు.. 67 శాతం పూర్తి అయ్యాయని జడ్ఎం కలెక్టర్ కు వివరించారు..మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు... కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధికి సంబంధించి సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..

**రూ.1.08 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం**
పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 24 క్లెయిమ్ లకు రూ.1.08 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 5 క్లెయిమ్స్ కు సంబంధించి రూ. 36,29,038/-, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద 9 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.38,76,577/-, వడ్డీ రాయితీ రీయింబర్స్‌మెంట్ క్రింద 10 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.33,05,956/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ క్రింద 6, ఎస్సీ క్రింద 18 మొత్తంగా 24 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి , ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజా మహేంద్రనాథ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్ర రావు, వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్తాన్ ను ఉగ్రవాద దేశంగా ప్రకటించి ఆంక్షలు విధించాలి

## విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య.









**కర్నూ లు ప్రతినిధి ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ రోజు ఉదయం 10:30 గం.లకు విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కాశ్మీర్ లో ఉగ్రమూకల చేతిలో దారుణంగా హత్య గావింపబడిన హిందూ బంధువులకు అశ్రు నివాళి అందించే శ్రద్ధాంజలి శిబిరంలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాలు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ.
కాశ్మీర్ లోని పేహేల్గావ్ లో పాకిస్తాన్ ఉగ్రమూకలు ఏతప్పూ చేయని అమాయక హిందూబంధువులను, నూతనంగా వివాహం చేసుకుని అందమైన తమ వైవాహిక జీవనాన్ని ఆనందంగా గడపాలని వచ్చిన ఆ రెండు జంట,కాళ్ళ పారాణి ఆరకముందే...ఆ అమ్మాయిల భర్తలను వారి కళ్ళెదుటే తలలో బుల్లెట్లు దింపి కాల్చిచంపిన ఆ ముష్కర ఉగ్రవాదులు ఏమి ఆశిస్తున్నారు, హిందువులే వారి లక్ష్యం...భారతదేశంలో మెజారిటీ గా ఉన్న హిందువులను భయభ్రాంతులకు గురి చేసి దేశం వదిలి పారిపోయే లా చేయాలన్నదే వారి లక్ష్యం.దీనికోసం సిగ్గు ఎగ్గూ లేని ఓటుబ్యాంకు రాజకీయాలు చేసే కుహనా లౌకికవాదులు, మేధావులు ఇతోధికంగా వారికి సహాయం చేస్తున్నారు. ఇది ఇలాగే జరిగితే ఒకప్పుడు హిందువు ఉండేవాడు అనే రోజులు రావడానికి ఆశ్చర్య పడక్కరలేదు.
కుల,భాష,వర్ణం,వర్గాలకు అతీతంగా ఇప్పటికైనా స్పందించు,ఉగ్రవాదానికీ లేక ఉగ్రవాదికి వ్యతిరేకంగా, మన తీవ్రమైన స్వరాన్ని ....వినిపించాలని పిలుపునిచ్చారు.విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి మాట్లాడుతూ... హిందువులలోని అనైక్యత వల్ల రాబోయే రోజుల్లో ఎప్పటికైనా " ఒక మతం(ధర్మం) ఉన్నది ఎప్పుడూ తీవ్రవాదులు ఏమి చేసినా భరిస్తూ నిస్తేజంగా నోరుమూసుకుని పడిఉంటారని,వీళ్ళు ఎప్పటికీ సంఘటితం కలవలేరన్‌భావన కలిగితే
ఏదైనా సంఘటన జరిగితే 2 రోజులు మాట్లాడుకుని మర్చిపోతారు ఆని తెలిసిన రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులను వెంటాడటం మోదలెడతారు..ఇప్పటికైనా కళ్ళుతెరవండి....అందరూ నావాళ్ళు,అంతా మంచే జరుగుతుందని భావించే నిన్ను,నీ కుటుంబాన్ని, నిర్దాక్షిణ్యంగా ...మతం కోసం మారణ కాండను జరిపే గుంట నక్కలు కాచుకుని ఉన్నాయి తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ఇంకా విచ్చేసిన ఆర్.యస్.యస్.నాయకులు,కుల సంఘాల కార్యకర్తలు,లితాపీఠం వ్యవస్థాపకులు సుబ్బి స్వామి మేడా సుబ్రహ్మణ్యం,విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్,విశేష సంపర్క కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ....
పహల్గావ్ లోని బైసారం కొండల లోయ ప్రాంతంలోని మైదానంలో " మినీ స్విజర్లాండ్ " గా పిలిచే ఆ ప్రదేశంలో ప్రశాంతంగా అమాయక ప్రజలు ప్రకృతిని ఆస్వాదిస్తున్న వేళ హఠాత్తుగా సైనిక దుస్తుల్లో వచ్చిన 6 ఉగ్రమూకలు మంది నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్నారు, మరో 20 మంది గాయపడడానికి కారకులైనారు. మతం పేరుతో కాశ్మీర్లో పాకిస్తాన్ చేస్తున్న ఉగ్ర మారణ హోమాన్ని ఇకనైనా ఆపకపోతే ఆ దేశంపై యుద్ధం ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు.
అభం శుభం తెలియని సామాన్య హిందూ ఆడవాళు ,,మగవాళ్ళు వారి మతాన్ని అడిగి మరి చంపిన పద్ధతిని చూస్తే మతం కోసం మారణ హోమం చేస్తున్న ఉగ్రమూకల పిరికిపంద చర్యలు చాలా తీవ్రంగా ఉండాలని పిలుపునిచ్చారు....ఈ కార్యక్రమంలో సందడి మహేష్ రాష్ట్ర కోశాధికారి, అనంత విశ్వప్రసాద్ రాష్ట్ర ధర్మ ప్రచార ప్రముఖ, ఈ పూరి నాగరాజు విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి, గూడూరు గిరిబాబు జిల్లా సహకార దర్శి, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు, జంపాల నవీన్ కుమార్ జిల్లా సామాజిక సమరసత ప్రముఖ, శివకోటి చంద్రశేఖర్ జిల్లా మందిర ప్రముఖ, గోరంట్ల రమణ విభాగ్ సమరసత ప్రముఖ, బాబురావు, ఉపేంద్ర నాయక్, అనిల్ సింగ్, ముత్యాల ఈశ్వర్, బీసన్న, జయప్రకాశ్ సింగ్, పాల్గొన్నారు.

# ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా జిల్లాలో విస్తృత తనిఖీలు

**బహిరంగ మద్యపానం చేస్తున్న వారిపై 111 కేసులో నమోదు**

**మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మందిపై చట్ట ప్రకారం చర్యలు**

**మోటార్ వాహన చట్టం ఉల్లంఘించిన 194 వారికి 97640 రూపాయల జరిమాన**

**బహిరంగ మద్యపానం,జూదం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక డ్రోన్ నిఘా**





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 25, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విస్తృత తనిఖీలు నిర్వహించి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా నిర్మానుష్య ప్రదేశాలు, తోటలు, పట్టణ/ గ్రామ శివారు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా, విస్తృత తనిఖీల ద్వారా 111 మందిపై కేసులు నమోదు చేయడం జరిగింది. నాటు సారా నిర్మూలనలో భాగంగా నాటు సారా విక్రయదారులపై రెండు కేసులు నమోదు చేయడంతో పాటు గ్రామాలలో సారా విక్రయ దారులకు, ప్రజలకు వాటి వలన కలిగే దుష్ప్రభావాలపై పోలీసు అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన 194 మందికి 97640/-రూపాయల జరిమానా విధించడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మంది పైన చట్ట ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గ్రామసభలు నిర్వహించి గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా అందరూ ఐకమత్యంతో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసు వారిని సంప్రదించాలని వారు పరిష్కారం చూపిస్తారని తెలియజేశారు అంతేకాక రోడ్డు ప్రమాదాలు సైబర్ క్రైమ్ నేరాలు బాల్య వివాహాలు మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటి గురించి ప్రజలలో చైతన్యం కలిగించడం జరిగింది. జిల్లాలో ఎవరైన చట్ట వ్యతిరేక, క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# 11 నెలలుగా గుర్తుకురాని భవన నిర్మాణ కార్మికులు

**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 రిపబ్లిక్ న్యూస్**




భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో పిఠాపురం అంబేద్కర్ భవన్ నందు ఏర్పాటుచేసిన వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి వినతిపత్రం అందించారు. దీనికి పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ ఇంకా కార్మికుల సంక్షేమ పథకాలు మొదలెట్టలేదా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తక్షణం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. రమణరావు, ఆర్.వి. నరసింగరావు మాట్లాడుతూ,జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు చేస్తున్న అన్యాయాన్ని మేము అధికారంలోకి రాగానే సరిచేసి న్యాయం చేస్తామని, ఇందుకు 2 కోట్ల ఆర్థిక సహకారం కార్మికులకు అందిస్తానని ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలు 11 నెలలలో ఒక్క సారి కూడా పవన్ కళ్యాణ్ గారికి గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కార్మికుల దుర్భర పరిస్థితులు గమనించి మానవతా దృక్పధంతో భవన కార్మికుల సంక్షేమ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విస్తృత పోరాటాలకు కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కెవి.గోపాలరావు, కరణం విశ్వనాథం, దేగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకే కేజీ బంగారం రూ.48.50 లక్షలతో నిందితుడు పరార్ .

**కర్నూలు టూ టౌన్ లో బాధితులు ఫిర్యాదు .**

**నిందితుడు అరెస్టు, 45.91 లక్షలు రికవరీ .**

**సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి, ముద్దాయిని గుర్తించిన పోలీసులు.**

**ఎవరైనా తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటే నమ్మి మోసపోవద్దని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి.**





**కర్నూల్ క్రైమ్ ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25)**
తక్కువ ధరకే కేజీ బంగారాన్ని ఇప్పించి అధిక లాభానికి అదే బంగారాన్ని అమ్మి సొమ్ము చేయిస్తానని నమ్మించి డబ్బుతో పరారైన నిందితున్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అరెస్టు చేశామని కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు.
ఈ సంధర్భంగా శుక్రవారం కర్నూల్ డిఎస్పి జె . బాబు ప్రసాద్ డిఎస్పీ కార్యాలయంలో కేసుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్, విజయనగర్ కాలనీకి చెందిన రంగు నాగేష్ అలియాస్ నాగిరెడ్డి అనే వ్యక్తి హైదరాబాద్ లోని సనత్ నగర్ లో నివాసం ఉంటున్న సంతోషమ్మను కలిసి తనకు రూ.60 లక్షలు ఇస్తే కేజీ బంగారాన్ని కొనిపెట్టి, అదే బంగారాన్ని రూ.30 లక్షల లాభంతో రూ.90 లక్షలకు అమ్మి పెడతానని హామీ ఇచ్చాడన్నారు. అతని మాటలు నమ్మిన సంతోషమ్మ ఆశ పడి కొద్ది రోజుల క్రితం తన భర్త సొంత ఇంటిని అమ్మగా వచ్చిన రూ. 48.50 లక్షలను ఏప్రిల్ 19 వ తేదిన నిందితునికి ఇచ్చేందుకు సిద్ధమయ్యింది. ఒప్పందం ప్రకారం నిందితుడు నగేష్ తాను తెచ్చుకున్న అద్దె కారులో హైదరాబాద్ నుండి బయలుదేరి కర్నూలు వచ్చారు. సంతోషమ్మ దంపతులను ఎక్కించుకొని కర్నూలు నగరంలోని సాయిబాబా ఆలయం వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ వారిని అక్కడ వేచి ఉండమని చెప్పి వారు తెచ్చిన రూ.48.50 లక్షల డబ్బుతో కూడిన బ్యాగుతో కారులో పరారయ్యాడు. అసలు విషయం తెలుసుకున్న బాధితురాలు సంతోషమ్మ తన భర్తతో కలిసి ఏప్రిల్ 21 వ తేదీ ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కర్నూలు రెండవ పట్టణం పోలీస్ స్టేషన్లో %జతీ.చీశ:95/2025 ఖ/o 318(4) దీచీ% కింద నమోదు చేశారు. ఈ మేరకు సీఐ జీవి నాగరాజారావు కేసు నమోదు చేసుకుని తన సిబ్బంది రవి , మహేంద్ర తో కలిసి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు.
ఈ మేరకు సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి, ముద్దాయి ని హైదరాబాదు సిటిలో అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి రూ.45.91 లక్షలు రికవరీ చేశామని తెలిపారు. ఎవరైనా తక్కువ ధరకు బంగారాన్ని ఇప్పిస్తామని చెప్పినా, ఇతర కారణాల వల్ల అధిక లాభం చేకూరుస్తామని చెప్పినా నమ్మి మోసపోవద్దని ఎవరైనా అనుమానితులు ఉంటే దయచేసి పోలీసు వారికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు, కర్నూలు టు టౌన్ ఎస్సై మల్లికార్జున, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు, కానిస్టేబుళ్ళు రవి కుమార్, మహేంద్ర, రంగముని , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూనె గింజల పంటల ఉత్పత్తి గణనీయంగా పెంచాలి

## జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు, జిల్లాలో నూనె గింజల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని నేషనల్ మిషన్ ఆఫ్ ఎడిబిల్ ఆయిల్స్- (ఆయిల్ సీడ్స్ ) కన్వర్జెన్స్ సమావేశము లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ తన చాంబర్ లో నేషనల్ మిషన్ ఆఫ్ ఎడిబుల్ ఆయిల్స్ కన్వర్జెషన్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మరియు రైతుల సంక్షేమ విభాగం ద్వారా " క్రిశోన్నతి " పథకం క్రింద నేషనల్ మిషన్ ఆఫ్ ఎడిబుల్ ఆయిల్స్- ఆయిల్ సీడ్ ను కొత్తగా ఏర్పాటు చేసి , దీని ద్వారా జిల్లాలో 5 సంవత్సరాల కాలం లో నూనె గింజల ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి తీసుకోవలసిన చర్యలు , మార్గదర్శకాలను సూచిస్తున్నదని తెలిపారు. నూనె గింజల ఉత్పత్తి కొరకు 500 హెక్టార్ల భూమి ఖరీఫ్ కొరకు మరియు 500 హెక్టార్లు రబి సీజన్ లకు కేటాయించాలని కోరారు. వీలైనంతవరకు సాగులో లేని భూములను గుర్తించి ఆ భూములను సాగులోనికి తీసుకుని వచ్చి అందులో నూనె గింజల సాగు జరిపే చర్యలు తీసుకోవాలని తెలిపారు.200 మంది రైతుల భూముల ను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసుకొని వారిని ప్రోత్సహించి వారికి ఈ నూనె గింజల సాగువలన ఎక్కువ ఆదాయం వస్తుందని తెలియజేస్తూ వారిని చైతన్యపరిచి నూనె గింజల సాగు పెంచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారిని వరలక్ష్మి మాట్లాడుతూ%"%" డిస్టిక్ ఆయిల్ సీడ్ మిషన్ కమిటీ ," కి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉంటారని, సహకార శాఖ ,వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, ఆత్మ, బ్యాంక్ మరియు ఎఫ్.పి. ఓ లు మెంబర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. అలాగే " డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ కమిటీ " కి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరిస్తూ వ్యవసాయ, ఆత్మ, ఆర్థిక శాఖ అధికారులు మెంబర్లుగా వ్యవహరిస్తారని తెలియజేశారు. ఈ రెండు కమిటీలు రైతులకు అవసరమైన అన్ని సేవలు అందజేస్తారని తెలియజేశారు.ఈ సమావేశానికి జిల్లా అగ్రికల్చర్ అధికారి లలితా వరలక్ష్మి, కోఆపరేటివ్ అధికారి రామాంజనేయులు ,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామచంద్ర రావు , ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, డిఎం సీడ్స్ ధనలక్ష్మి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ రత్న ప్రసాద్ , ఎస్ ఈ ఇరిగేషన్ ద్వారక నాథ్ రెడ్డి, బనవాసి కెవికె ప్రిన్సిపాల్ రాఘవేంద్ర చౌదరి, ఎఫ్ పి ఓ లు ఎమ్మిగనూరు, గోనెగండ్ల, పత్తికొండ సంబంధితులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని ఖండిద్దాం –అమరులకు శ్రద్ధాంజలి ఘటిద్దాం

## అను నినాదంతో నంద్యాలలో ఎన్ఎండి ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల నిరసన ర్యాలీ




**నంద్యాల ఏప్రిల్ 25( రిపబ్లిక్ న్యూస్) :**
జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ వద్ద జరిగిన అమానుష ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు నివాళులు అర్పించేందుకు నంద్యాలలో ఎన్ఎండి ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించబడింది. స్థానిక తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయం నుండి శ్రీనివాస్ సెంటర్ మీదుగా గాంధీచౌక్ వరకు ఈ భారీ నిరసన ర్యాలీ జరిగింది. నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, డాక్టర్లు, అడ్వకేట్లు, వ్యాపారవేత్తలు, నంద్యాల జిల్లా ఇమాముల సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, పౌరసమాజం సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈ దాడిలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం, మరెంతోమంది గాయపడటం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ దాడి దేశంపై జరిగిన దాడిగా చూస్తున్నామని భారతీయుల మనోధైర్యాన్ని శత్రు బుల్లెట్లు ఎప్పటికీ ఆపలేవన్నారు. ఉగ్రవాదాన్ని తక్షణమే తుడిచిపెట్టేలా భారతీయులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. అదే విధంగా నంద్యాలలో ఒక్క పిలుపుతో నంద్యాలలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు డాక్టర్లు, అడ్వాకెట్లు, వ్యాపారస్తులు, నంద్యాల ప్రజలు అన్ని వర్గాల వారు ఐకమత్యంగా పాల్గొని తమ దేశభక్తిని చాటారని ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు ప్రశంసించారు.

# జమ్మూ కాశ్మీర్... పహల్గాంలో పర్యాటకులపై దాడికి నిరసన గా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మానవహార నిరసన






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25):** భారతదేశ ప్రజల ఐక్యత దేశాభివృద్ధి చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో పర్యాటకులపై దాడికి పాల్పడ్డారని జనసేన నాయకులు అన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు సూచన మేరకు శుక్రవారం కర్నూల్ నగరంలోని రాజ్ విహార్ కూడలిలోని పహల్గాం లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మానవహారం నిర్వహించారు. ఉగ్రవాదం నశించాలి, దోషులను శిక్షించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అన్ని మతాల వారు కొలువైన ప్రాంతం భారతదేశమని ఏ మతమో తెలుసుకొని అమాయకులైన పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ దుర్ఘటనను పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అందరూ ఖండించాలని కోరారు. తీవ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు సరైన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్, జనసేన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రేఖ గౌడ్, కోడుమూరు నియోజకవర్గ నాయకులు సంధ్య విక్రమ్ కుమార్, బి సుధాకర్ యేసేపోగు బజారి, కటిక షబ్బీర్, అనిత శ్రీ, గోవిందు, శాలు భాష తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గామ్ లో భారతీయులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

**భారత దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని రూపుమాపి,శాంతిని నేలకోల్పాలి.**

**ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన.**




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 25(రిపబ్లిక్ న్యూస్)**
పహాల్గామ్ లో భారతీయులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి నాగార్జున, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు భూపాల్ లు డిమాండ్ చేశారు. గురువారం రాయలసీమ యూనివర్సిటీ ముఖద్వారం ముందు కొవ్వొత్తుల ప్రదర్శనత సంఘీభావం తెలియజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిన పహాల్గామ్ లో ప్రకృతి ఒడిలో సేద తీరుతున్న భారతీయులపై ఉగ్ర మూకలు జరిపిన నరమేధ కాల్పుల్లో అధిక సంఖ్యలో భారతీయులు ప్రాణాలు విడిచారని, ఈ సంఘటన యావత్ ప్రపంచాన్ని కుదిపేసే అంశంగా భావించడం జరుగుతుందని వారు విచారం వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి పేరుతో ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి ఉన్నప్పటికీ కూడా, ఐక్యరాజ్యసమితిని లెక్క చేయకుండా పాకిస్తాన్ దేశం ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని ధ్వజమెత్తారు. భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఉన్నప్పటికీ కూడా, పాకిస్తానీ దుర్బుద్ధిని ప్రదర్శిస్తూ, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే ఉగ్రవాదులను ప్రోత్సహించడం దుర్మార్గమైనటువంటి చర్యగా భావించడం జరుగుతుందని అన్నారు. నిత్యం భారత్ సరిహద్దు ప్రాంతాల్లో మరిముఖ్యంగా కాశ్మీర్ లాంటి వివాదాస్పదమైనటువంటి ప్రాంతాల్లో నేటికీ కూడా అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని, భారతీయులు బిక్కు బిక్కుమంటూ బ్రతుకీడుస్తున్నారని, భయమే వారి పాలిట శాపమైందని అన్నారు. కావున ఇప్పటికైనా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి దేశాలు సైతం పాకిస్తాన్ ను దోషిగా నిలబెట్టేందుకు ప్రపంచ దేశాలు స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.విజయ కుమార్ నాయుడు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మద్దిలేటి, మౌలాలి, విద్యార్థినీ,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో పొగాకు పంట కాలిపోయి సుమారు 10 లక్షల రూపాయల ఆస్తి నష్టం

## :- రైతు ఆకుల.వెంకటేశ్వర్లు(ఇస్కాల గ్రామం)



**పాములపాడు ఏప్రిల్-25 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో పొగాకు షెడ్డు దగ్గర 5 ఎకరాలు నిల్వ చేసి ఉంచారు రైతు ఆకుల వెంకటేశ్వర్లు.పొగాకు ను దానిని మార్కెట్ కి తీసుకు వెల్దాము అనేసరికి ఎండ తీవ్రత కు పొగాకు పంట వేడిమి గాలులకు, చెలరేగి. పెద్ద పెద్ద మంటలు చెలరేగి పొగాకు మొత్తం కాళీ, బూడిద అయ్యింది. మంటలు ఆర్పే లోపు ఉన్నదంతా కాళీ బూడిద అయినది. అంతేకాకుండా మంటలు ఆర్పే సమయంలో ఒకరికి కాలు కొంచం మంటలో కాలింది. రైతు సుమారు 5 ఎకరాలు సాగుచేసుకొని చేతికి వచ్చిన పంటను ఇలా బూడిద అయిపోతు ఉంటే. చూసి ఏమి చేయలేక దిక్కు తోచని స్థితి లో ఉండిపోయాడు. రైతు వెంకటేశ్వర్లు సుమారు 10 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని.బోరున విలపించారు. కావున ప్రభుత్వం అధికారులు తక్షణమే రైతు కి నష్ట పరిహారం ఇప్పించాలని కోరడమైనది. రైతు మరియు ఇస్కాల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.

# పహాల్గామ్ లో భారతీయులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 25)**
మాజీ సైనికులుఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంఘీభావంగా కర్నూలు కలెక్టరేట్ ముందు కొవ్వొత్తుల ప్రదర్శన.భారత దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని రూపుమాపి,శాంతిని నేలకోల్పాలి. అని మాజీ సైనికులు తెలియజేశారు కావాలంటే దేశం కోసం దేశ రక్షణ కోసం మళ్లీ యుద్ధంలో పాల్గొంటామని మాజీ సైనికులు పేర్కొన్నారు దేశ శాంతి భద్రత కోసం ఎంతవరకైనా పోరాడుతామని ప్రాణాలు అర్పించడానికి మేము సిద్ధమని కార్గిల్ యుద్ధంలో మేమందరం పనిచేశామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలిస్తే మళ్లీ యుద్ధంలో పాల్గొంటామని కర్నూల్ మాజీ సైనికుల జనరల్ కర్నూల్ సెక్రెటరీ సుధాకర్ తెలియజేశారు

# యాదవులను అణిచివేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**- యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేశ్ యాదవ్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25( రిపబ్లిక్ న్యూస్)**
కాంగ్రెస్ సర్కార్ యాదవులను కావాలనే దురుద్దేశంతో, కుట్రపూరితంగా అణచివేసే ప్రయత్నం చేస్తుందని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేశ్ యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో నామినేట్ పదవుల్లో కానీ, పార్టీ పదవుల్లో గాని యాదవులకు సముచిత స్థానం కల్పించడం లేదని వాపోయారు. జగిత్యాల జిల్లాలో సాక్షాత్తు పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గంలో కేవలం ధర్మపురి ఏఎంసీ వైస్ చైర్మన్ మినహా, ఏడు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్, నామినేటెడ్ పదవుల్లో యాదవులకు జనాభా దామాషా ప్రకారంగా సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 92 వేల పైచిలుకు జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ పదవుల్లో, నామినేటెడ్ పదవుల్లో ఎక్కడ ప్రాధాన్యతనివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 20% ఉన్న యాదవ సామాజిక వర్గానికి రాష్ట్రంలో కూడా సరైన ప్రాముఖ్యతనివ్వలేదని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్న ఒక యాదవునికి ఎమ్మెల్సీ ఇచ్చి, మంత్రి పదవి కేటాయించాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పార్టీ పదవుల్లో గాని, నామినేటెడ్ పదవుల్లో గాని యాదవులకు సమిచితస్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రంలోని అన్ని యాదవ సంఘాలను కలుపుకొని తీవ్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

**- బీజేవైఎం జిల్లా నాయకుడు తిరుమల ప్రమోద్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 25( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని ఎండపల్లి మండల కేంద్రం నుండి కొండాపూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి దాదాపు గా 45 రోజుల పైనే అవుతుంది, ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా మంచిగా రాకపోకలకు అనుగుణంగా ఉన్న పాత తారు రోడ్డంతా జెసిబి లతో తవ్వి, నాసిరకం కంకర ని రోడ్డు పై పోసి తక్కువ మోతాదు లో చదును చేసినట్లు చేసి వదిలేసారు. దీంతో నిత్యం రాక పోకలకు వాహనదారులు చాలా ఇబ్బందుల పాలవుతున్నారని బీజేవైఎం జిల్లా నాయకుడు తిరుమల ప్రమోద్ ఆరోపించారు. కొండాపూర్ నుండి ప్రతీ రోజు దాదాపు గా 100 మందికి పైగా ప్రజలు ఈ రోడ్డుపై వారి వారి అవసరాల కోసం, వ్యాపార వ్యవహారా ల కోసం నిత్యం మండల కేంద్రంతో పాటు, ధర్మారం కి రాక పోకలు సాగించేవారు నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబ సభ్యులతో ద్విచక్ర వాహనం మీద ప్రయాణం చేసేప్పుడు, కంకర కుప్పల్లో వాహనం అదుపుతప్పి ( బండి స్కిడ్ అయి )కిందపడి అనేకమంది ప్రమాదాలకు గురయ్యారు. నిత్యం



రోడ్డుపై ప్రమాదాలకు కారణమవుతున్న కంకర

ప్రయాణికులను చేరవేసే ఆటో వాళ్ళు సైతం ఈ రోడ్డుపై వెళ్లాలంటే బెంబేలెత్తిపోతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు రోడ్డుపై నాసిరకం కంకర కుప్పలు ఉండడంతో వాహనాలు తరచుగా పంక్చర్ లు అవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. కావున సంబంధిత అధికారులు



బీజేవైఎం జిల్లా నాయకుడు తిరుమల ప్రమోద్

వెంటనే స్పందించి, సదరు కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకొని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి, త్వరితగతిన తారు రోడ్డు వేసేలా చేయాలని బీజేవైఎం జిల్లా నాయకుడు తిరుమల ప్రమోద్ తో పాటు కొండాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు. లేనియెడల గ్రామస్తులంతా రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, పిఎస్ఆర్ లు

**- ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన అఖిలేష్ యాదవ్ కు సన్మానం**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండల కేంద్రంలోని వివిఎస్ఆర్ గార్డెన్ లో గురువారం జరిగిన కంటెం తిరుపతి కూతురు వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పొనుగోటి శ్రీనివాసరావు( పిఎస్ఆర్) పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ధర్మారం మండల కేంద్రంలోని జైన ఈశ్వర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ



నాయకుడు ఎలుక రాజు యాదవ్ కుమారుడు అఖిలేష్ యాదవ్ ను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొనుగోటి శ్రీనివాసరావు, వెల్గటూర్ మండల పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి లు అభినందించి, శాలువాతో సన్మానించారు. ధర్మపురి మండలం రాజారాం గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయంలో ఈ నెల 30న నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపన కోసం పొనుగోటి శ్రీనివాసరావు రూ. 25 వేల విరాళాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి అందజేశారు. అనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి వారిరువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, నూనె



అఖిలేష్ యాదవ్ కు సన్మానం

శ్రీనివాస్, సొల్ల నరేష్, రావు సుగ్రీవ రావు, ఎలుక రాజు యాదవ్, యాగండ్ల గంగయ్య, జాడి రాజేశం, రంగు తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో వికసించిన పేదింటి విద్యా కుసుమం సాంబారి అర్చన



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గొడిశలపేట గ్రామానికి చెందిన సాంబారి సతీష్ కుమార్- సుమలత దంపతుల కూతురు సాంబారి అర్చన రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల లోని టిజిఆర్ జేసి ప్రభుత్వ కళాశాలలో ఎంపీసీ విద్యను అభ్యసించింది. తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు ఇటీవల ప్రకటించిన ఇంటర్ రెండవ సంవత్సర ఫలితాలల్లో ఎంపిసి విభాగంలో 1000మార్కులకు గాను 993మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటింది. తల్లిదండ్రులు నిరుపేద కుటుంబం కావడంతో తండ్రి రోజువారి పెయింటింగ్ కూలి పని చేస్తూ పిల్లలను పోషిస్తున్నారు. తండ్రి కష్టం కళ్లారా చూసిన అర్చన విద్యనే ఆయుధంగా మలుచుకొని, శ్రద్దతో చదివి ప్రతిభ కనబరిచింది.ప్రభుత్వ కళాశాలలో చదివి,రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన పేదింటి విద్యా కుసుమం సాంబారి అర్చన ను గ్రామ ప్రజలు అభినందించారు.ఇంటర్ ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన అర్చన కు పై చదువులకు పేదరికం అడ్డుగా మారింది. ప్రభుత్వం తన విద్యకు సహకారం అందిస్తే, రానున్న రోజులల్లో రాష్ట్రానికే గుర్తింపు వచ్చే విధంగా ఉన్నత చదువులు చదవాలని ఉందని అర్చన పేర్కొంది.

# ఉగ్రదాడి మృతులకు ధర్మారం మండల వాసులు కొవ్వొత్తులతో నివాళులు




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్)** ఎఇస్లామిక్ ఉగ్రవాదాన్ని అంతమొందించాల్సిన సమయం వచ్చిందిపెహల్గాం వద్ద జరిగిన ఘటనకు నిరసనగా ధర్మారం మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు విద్యార్థులు వ్యాపార సంస్థల యజమానులు పాత్రికేయ మిత్రులు యువ నాయకులు మహిళా సంఘాల నాయకులు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు అలాగే హిందూ సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం బందుకు పిలుపునిచ్చారు పలువురు మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధికి పెనుభూతంగా మారిన ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని అంతమొందించాల్సిన సమయం ఆసన్నమైనదని జమ్మూకాశ్మీర్‌లోని పెహల్గాం వద్ద అమాయక ప్రజలపై చేసిన ఇస్లామిక్ ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించాలని వారు మృతులకు క్యాండిల్లు వెలిగించి నివాళి అర్పించాలని ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్యగా అభివర్ణించి దోషులను అత్యంత కఠినంగా శిక్షించాలని ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా మానవత్వానికి వ్యతిరేకమేనని, కూకటివేళ్ళతో పెకిలించి శతృదేశం వెన్నులో వణుకు పుట్టించేలా భారత ప్రభుత్వాన్ని ధర్మారం మండలం తరపున క్యాండిల్ ప్రదర్శన కార్యక్రమం ద్వారా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు

# 25 వసంతాల గులాబీ పండుగను విజయవంతం చేయాలి

**కుంభమేళ తరహాలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ - కేసీఆర్ పాలనను తెలంగాణ ప్రజలు కోరుతున్నారు**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం ఏప్రిల్ , 25:**
ఏప్రిల్ 27 న ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే 25 వసంతాల గులాబీ పండుగను విజయవంతం చేయాలని, గులాబీ జెండాను గుండెకు హత్తుకుందామని ఊరు వాడా ఉప్పెనలా కదిలి ఓరుగల్లు మహా సభను విజయవంతం చేద్దామని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపు నిచ్చారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 24ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానాన్ని రజతోత్సవ సభలో చర్చించడం జరుగుతుందన్నారు.కనీవినీ ఎరుగని రీతిలో పండగ వాతావరణంలో కుంభమేళా తరహాలో కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రామగుండం నియోజకవర్గం నుంచి ఐదు వేల మంది ఈ సభకు తరలి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్న సమయంలో బషీర్ భాగ్ రైతుల మృతికి నిరసనగా ఆనాడు డిప్యూటీ స్పీకర్ గా ఉన్న కెసిఆర్ తన పదవికి



రాజీనామా చేసి పార్టీ ని స్థాపించి 14 ఎళ్ల అలుపెరని పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. పదేళ్ల కెసిఆర్ గారి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి నెంబర్ వన్ గా నిలిచింది అని ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందన్నారు.కెసిఆర్ పాలనలో వృద్ధులకు 2000 పెన్షన్ కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని సస్యశామలం చేశారని రైతులకు 24 గంటలు ఉచితంగా కరెంటు సాగునీరు సకాలంలో ఎరువులు పెట్టుబడి సహాయం అందించిన మనసున్న మహ రాజు కేసీఆర్ అని అన్నారు. పదేళ్ల ప్రగతి ప్రస్థానం వెనక్కి పోయిందని తెలంగాణ ప్రజలు దిగాలు పడుతున్నారని చందర్ పేర్కొన్నారు. కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని తెలంగాణ ప్రజలంతా కోరుతున్నారని ఆయన తెలిపారు. రామగుండం నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్మికులు అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో
బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, గోపు అయులయ్య యాదవ్, బోడ్డు రవీందర్,కుమ్మరి శ్రీనివాస్, కలవచర్ల కృష్ణవేణి, బొడ్డుపల్లి శ్రీనివాస్,జనగామ కవితా సరోజిని,తోట వేణు, చెలకలపల్లి శ్రీనివాస్, అచ్చ వేణు,నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, అ?వునూరి వెంకటేష్, జక్కుల తిరుపతి, తిమోతి, కిరన్ జీ, బచ్చాల రాములు,కోడి రామకృష్ణ క్రరీ ఓదేలు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

**సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**



హైదరాబాద్,ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) :హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**- కాశ్మీర్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య**

**పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్, 25( రిపబ్లిక్ న్యూస్)**
భారత దేశం నుండి ఉగ్రవాదులను తరిమి కొట్టాలని అదేవిదంగాఉగ్రవాదుల దాడులకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని పెద్దపల్లి జిల్లా సీపీఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య డిమాండ్ చేశారు.జమ్మూ కాశ్మీర్ పాహల్గం లో పర్యటకులపై ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కాల్పులకు సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం టీ జంక్షన్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై యాకయ్య మాట్లాడుతూ ప్రజాతంత్ర వాదులు మేధావులు కుల రాజకీయ




పార్టీలు యువత ముక్తకంఠంతో ఈ దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు.
జమ్ము కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడితో కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ ప్రజలతో పాటు దేశ ప్రజలకు రక్షణ కల్పించడంలో విఫ్లమైందని వారు విమర్శించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని దేశ సమైక్యత సమగ్రత కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రాణా నష్టాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. కాశ్మీర్లో శాంతిని నెలకొల్పాలని వారు అన్నారు. ఉగ్రవాదుల కాల్పులు లో మరణించిన వారి కుటుంబాలను 50 లక్షల ఎక్స్ గ్రే షియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని వారు కోరారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముత్యంరావు, మహేశ్వరి గోదావరిఖని పట్టణ కమిటీ నాయకులు సారయ్య, నాగమణి, సాగర్, సంతోష్, కిషన్, నాయక్, రాధాకృష్ణ, రవి, సంతోష్, వెంకటస్వామి, ప్రశాంత్, నాగమణి, సమ్మక్క, రామలక్ష్మి, బండి లక్ష్మి, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బండి ఆత్మకూరులో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన

సిపిఎం ప్రజాసంఘాల నిరసన

అదే రోజు రాత్రి జనసేన ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన






**బండి ఆత్మకూరు ,ఏప్రిల్ 25, (రిపబ్లిక్ న్యూస్):** జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాద దాడులను వ్యతిరేకిస్తూ మండల కేంద్రం బండి ఆత్మకూరులో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. శుక్రవారం సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు రత్నమయ్య, మండల నాయకుడు డేవిడ్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జావిద్ లు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పర్యాటక ప్రాంతం పహాల్గంలో ఉగ్రవాదులు దాడులకు తెగబడి అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్న నరరూప రాక్షసులకు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ముందుగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. అలాగే ఉగ్రవాదాన్ని అరికట్టడంతో పాటు దేశంలో శాంతి సామరస్యాన్ని కాపాడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాద కార్యకలాపాలను కూకటి వేళ్ళతో పెకలించాలని కోరారు. మత సామరస్యాన్ని కాపాడాలని కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద కార్యకలాపాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హెూం మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రాజేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుళాయి స్వామి, సమాచార హక్కు చట్టం నాయకులు గంగాధర్ రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు మనోహర్, మీసేవ నిర్వాహకులు రఫీ, శ్రావణ్, నారాయణ, నక్క శ్రీను, తిరుపాలు, పాస్టర్ ఏంజెల్, తదితరులు పాల్గొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో యువకుల నిరసన ప్రదర్శన**

జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడులను వ్యతిరేకిస్తూ బండ ఆత్మకూరు జనసేన మండల కమిటీ ఆధ్వర్యంలో యువకులు శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉగ్రవాదాన్ని అంతమొందించాల్సిన సమయం ఆసన్నమైందని యువకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో ఉమాదేవి అమ్మవారు



**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 25, (రిపబ్లిక్ న్యూస్):** నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి వెలసిన ఓంకార క్షేత్రంలో ఉమాదేవి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఆలయ అర్చకులు చక్రపాణి అమ్మవారిని వివిధ రకాల పూలమాలలు, నిమ్మకాయల మాలలు, మెడలో హారంతో ప్రత్యేక అలంకరణ చేశారు. కాగా ఓంకార క్షేత్రానికి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలోని పంచభూగ్గల కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులు కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి వెళ్లి అక్కడ అన్నపూర్ణాదేవి, అద్దాల మండపంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆశ్రమానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు.

### అమాయక ప్రాణాలతో చెలగాటమాడుతున్న

## ఉగ్రవాదులది పిరికిపంద చర్య

**టియూడబ్ల్యుజే రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్**

**జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జర్నలిస్టుల నివాళి**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధిఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్)** అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఉగ్రవాదులది పిరికి పంద ల చర్య అని టియూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టులు శుక్రవారం కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దుఃఖంలో పాలుపంచుకుంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి, మానవత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జమ్మూ కాశ్మీర్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చింతకింది చంద్రమొగిళి, గుడ్ల శ్రీనివాస్, యండీ.గౌస్ పాషా, ప్రవీణ్ రెడ్డి, వీరమల్ల విద్యాసాగర్ రావు, పంది కుమార్, ముత్యాల కృష్ణమూర్తి, కొలిపాక కృష్ణ, మోదుంపల్లి సాగర్, ఈదునూరి జైపాల్, తిరుమల సురేష్, మోలుగూరి కమల్, జాపతి సంజీవ్, కన్నూరి ఆంజనేయులు, యండీ.ఇబ్రహీం, మాజీద్ పాషా, యండీ.వలీ పాషా, తిరుపతి, కొలిపాక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవులతో యాదగిరిగుట్టలో పెరిగిన రద్దీ



యాదగిరిగుట్ట,ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ బాగా పెరిగింది. సెలవుల కారణంగా భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. దీంతోఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేసవి సెలవుల దృష్ట్యా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులుతీరారు. ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్టాండ్ ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది. మరోవైపు జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ముందస్తుగా దేవస్థానం తమ భద్రతా బలగాలను అప్రమత్తం చేసినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..

ఇంటి నిర్మాణ ప్రతి దశలో ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది..

ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల..

4 విడతలలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల..

భూ హక్కులపై రైతన్నలకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన..

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మరియు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు విజయ రమణ రావు గారు ప్రారంభించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారితో మరియు అదనపు కలెక్టర్ డి.వేణు గారితో కలిసి పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంవిజయరమణ రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అందించాలని లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని , ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ఆయన అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కట్టించామని ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. పేదలకు 4 విడత లలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు , ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ గారు రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల, ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 20 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల అభివృద్ధికి కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.గంగయ్య,ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్, ఎంపీడీఓ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

**మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు -వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు**



సిద్దిపేట,ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) :
వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు-చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్లో వేస్తున్నామని హైదరాబాద్తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

## సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు



న్యూఢిల్లీ,ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) : కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం ఆదేశాలు
ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంపై తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి సూచించింది. కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై ప్రైవేటు మత్స్యకారుల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు ఇచ్చింది. ఏపీ వెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సుప్రీంకోర్టు ఆదేశాలను సరిగా అమలు చేస్తున్నారో లేదోనని నివేదిక ఇవ్వాలని చెప్పింది. కొల్లేరు సరిహద్దులను పరిశీలించాలి, నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు స్టాండింగ్ కమిటీ- తీర్మానాలను, కొల్లేరు సరిహద్దులపై ఆర్ సుకుమార్ కమిటీ- ఇచ్చిన నివేదికను పరిశీలించి సమస్యను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని సూచించింది. వన్యప్రాణుల సంరక్షణ చట్టంకు అనుగుణంగా కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యం నోటిఫై చేశారా ? కొల్లేరులో ఉన్న ప్రైవేటు భూ యజమానుల హక్కులను ఎలా సెటిల్ చేశారు. 12 వారాల్లోగా సుప్రీంకోర్టులో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

**మాజీ ఐజి ప్రభాకర్ రావుబెయిల్ పిటిషన్‌పై విచారణ**



హైదరాబాద్,ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) : తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన తరఫున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్ వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని, అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది నిజం కాదని వాదించారు. పోలీసుల తరఫున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. 65 ఏళ్ల వయసుందన్న సాకుతో ప్రభాకర్‌రావు దర్యాప్తు నుంచి తప్పించుకోలేరన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు- పూర్తి ఆధారాలు ఉన్నాయని, హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి నీళ్లలో పడేసినట్లు దర్యాప్తులో తేలిందని లూథ్రా న్యాయస్థానానికి వివరించారు. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

# 25 సంవత్సరాల తర్వాత
# పూర్వ విద్యార్థులు కలయిక

- వేదిక కనకయ్య కొట్టాల జిల్లా పరిషత్ హైస్కూల్
- 1999 - 2000 సంవత్సరం చెందిన పూర్వ విద్యార్థులు విద్యార్థినిలు
- అలనాటి జ్ఞాపకాలను గుర్తించుకుంటూ ఈ ఆత్మీయ సమ్మేళనం




**నంద్యాల ఏప్రిల్ 25( రిపబ్లిక్ న్యూస్)::** 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థిలు విద్యార్థినిల ఆత్మీయ సమావేశం ఏర్పాటు జరిగినది వేదిక జిల్లా పరిషత్ హై స్కూల్ కనకయ్య కొట్టాల .అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 1999 - 2000 విద్యా సంవత్సరానికి చెందినటువంటి పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో జడ్పీహెచ్ఎస్ కనకయ్య కొట్టాల పాఠశాల యందు ఆత్మీయ సమ్మేళన నిర్వహించుకోవడం జరిగినది. ఇందుకు పూర్వ విద్యార్థులు ఆనాడు బోధించినటువంటి ఉపాధ్యాయులు కూడా హాజరు కావడం జరిగింది. విద్యార్థులు అందరూ కలిసి వాళ్ళ గురువులను గౌరవించుకుంటూ సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అందరు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్స్ గా రవికుమార్. భాస్కర్. పరమేశ్వరుడు. వెంకటరత్నం. రాము. పాల్గొని కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించినందుకు వాళ్లకు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో అందరూ కలిసిపోవడం జరిగినదిఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో అందరూ సరదాగా గడపడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడి నేలల పరిరక్షణకు చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 25, రిపబ్లిక్ న్యూస్:-**
చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలల పరిరక్షణ) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డీఓలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలల గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 519 చిత్తడి నేలలను గుర్తించి వాటిని గ్రౌండ్ ట్రూతింగ్ కూడా చేయడం జరిగిందని, ఇందులో 10 అటవీ శాఖ పరిధిలో, ఇతర ప్రాంతాలలో ఉన్న 509 చిత్తడి నేలలను సంబంధిత శాఖల అధికారులు సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న చిత్తడి భూములను గుర్తించి నోటిఫికేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి సూచించిన ప్రొఫార్మాలో వివరాలు నింపి పంపాలని ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు.

## కానిస్టేబుల్ ఆత్మహత్య యత్నం



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 25, (రిపబ్లిక్ న్యూస్):** ఏఆర్ కానిస్టేబుల్ చిన్ని కృష్ణ పురుగులు మందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాలపడ్డారు. శుక్రవారం నంద్యాల మండల పరిధిలోని శివ గార్డెన్స్ వద్ద పురుగుల మందు త్రాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా గమనించిన స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలతోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

## పాత్రికేయుడు నంద్యాల 12 వ వార్డు కౌన్సిలర్

# కండే శ్యాం పై దాడి

- రాజకీయ అరంగేట్రంలోనే స్వతంత్ర అభ్యర్థిగా సంచలన విజయం
- రాజకీయ ఎదుగుదల ఓర్వలేక భౌతిక దాడి
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆర్యవైశ్య సంఘాల డిమాండ్




**నంద్యాల ఏప్రిల్ 25 (రిపబ్లిక్ న్యూస్) :** సీనియర్ పాత్రికేయుడు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండే శ్యాంసుందర్ లాల్ పై శుక్రవారం దాడి పట్టణంలో సంచలనం సృష్టించింది. 2021 మున్సిపాలిటీ ఎన్నికలలో పట్టణంలోని 12వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన పాత్రికేయుడు శ్యాంసుందర్ గెలుపు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అనంతరం 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి ఎన్ ఎండి ఫరూక్ గెలుపులో కీలకపాత్ర పోషించారు .గత కొద్ది నెలలుగా పట్టణంలోని భూవివాదంలో ఏ టు జెడ్ బాబు, మరికొందరు శ్యాంసుందర్ మరియు మిత్రులపై ఆరోపణలు చేశారు. గత ఐదు రోజుల క్రితం శ్యాంసుందర్ మిత్రులు, సీనియర్ పాత్రికేయులు చలం బాబు, మధుబాబు యోగా గురూజీ ఆనంద్ పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఆరోపణలను సాక్షాదారాలతో ఖండించారు. అంతేకాకుండా మాపై ఆరోపణలను సాక్షాదారులతో మీరు నిరూపిస్తే మున్సిపాలిటీకి కోటి రూపాయలు విరాళం ఇస్తానని లేనిపక్షంలో లక్ష రూపాయలు మీరు ఇస్తారా అని సవాల్ విసిరారు. కానీ శ్యాంసుందర్ , మిత్రులపై పాంప్లెట్లను పంచుతూ ఏ టు జెడ్ బాబు శుక్రవారం దుష్ప్రచారం చేస్తున్నారని అడ్డుకోపోతే మరికొందరితో రాళ్ల దాడి చేసినట్లు శ్యాంసుందర్ తెలిపారు. గాయపడిన శ్యాంసుందర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జిల్లాలో ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగడం ఓర్వలేక కొందరు వైసీపీ మాజీ ప్రతినిధులు రియాల్టర్ అయినా వైసీపీ నాయకులు అండతో భౌతిక దాడికి పాల్పడడం సిగ్గుచేటని వెంటనే ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య నాయకులు బింగుమళ్ల శ్యామ్, ఆర్యవైశ్య సంఘాలు కోరుతున్నాయిలి

### పరామర్శించిన ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల టిడిపి నాయకులు 12 వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ పై కొందరు వ్యక్తులు దాడి చేయడంతో వారు నంద్యాల ప్రభుత్వ హాస్పటల్ నందు చికిత్స తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హుటాహుటిన నంద్యాల ప్రభుత్వ హాస్పటల్ కు చేరుకొని 12 వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ ని పరామర్శించడం జరిగింది . అనంతరం వారి ఆరోగ్య వివరాలు డాక్టర్లు అడిగి తెలుసుకున్నారు . కండే శ్యాంసుందర్ లాల్ గారు త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు

## పహాల్గాం హంతకులను గుర్తించి కాల్చి పారేయాలి

- పాకిస్తాన్ దుశ్చర్యను ప్రతి భారతీయుడు ఖండించాలి
- కులం, మతం పేరు చెప్పి చంపడం నీచాతి నీచం
- ఉగ్ర దాడిపై తీవ్రంగా స్పందించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి ఏప్రిల్ 25( రిపబ్లిక్ న్యూస్) :**
కశ్మీర్ లోని పహల్గాం లో దారుణ మారణకాండ సృష్టించిన ఉగ్రదాడిపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీవ్రంగా స్పందించారు. పహల్గాం లో అమాయకుల ప్రాణాల ను బలిగొన్న ఉగ్రవాదులను గుర్తించి కాల్చి పారేయాలని అన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. దేశంలో పుట్టిన ప్రతి భారతీయుడు పహల్గాం లో జరిగిన దుశ్చర్యను ఖండించాలని, దారుణాతి దారుణంగా అరాచకం సృష్టించిన ఉగ్రవాదులకు నిలయమైన పాకిస్తాన్ పై చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో చల్లని ప్రాంతమైన కశ్మీర్లో సంతోషంగా, సుఖంగా, కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడిపేందుకు వెళ్లిన వారిని టార్గెట్ చేసి చంపడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి , కొత్తగా పెళ్లి చేసుకున్న వారి ని కూడా చంపడం నీచాతి నీచమని అన్నారు.మతం పేరు చెప్పి, కులం పేరు చెప్పి చంపడం భారతదేశంలో ఎప్పుడూ అలాంటి సంస్కృతి లేదని మంత్రి ఫరూక్




పేర్కొన్నారు. నేరస్తులకు మతం ఉండదని, ఏ మతానికి చెందిన వారైనా, ఏ సొసైటీ కి చెందిన వారైనా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడితే తీవ్రంగా స్పందించి ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

## జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికకు నివేదికలు ఇవ్వండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 25, రిపబ్లిక్ న్యూస్ :-**
ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక - నివారణ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో విపత్తు వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.గత సమావేశంలో ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, వరదలు తదితర విపత్తుల నుండి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఎప్పటికపుడు సంబంధిత అధికారులు అందజేయాలన్నారు. బదిలీ అయిన అధికారులు, ఫోన్ నెంబర్లు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గతంలో ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో 2007, 2009 సంవత్సరాలలో చామకలువకు వరదలు సంభవించి నంద్యాల పట్టణం సాధారణ స్థితికి రావడం 15-20 రోజుల సమయం పట్టిందని, ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి ప్రకృతి వైపరీత్యాలు వస్తే వాటిని నివారణకు పకడ్బందీ చర్యల నివారణకు నివేదికలు ఇవ్వాలన్నారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాల వల్ల చేతికొచ్చిన పంటకు నష్టం వాటిల్లడం, కుందేరు, బుగ్గవంక, పాలేరు, గాలేరు, మద్దిలేరు, సప్పిటి వాగులు కుందునదిలో కలవడం తదితర అంశాలపై దృష్టి సారించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
జిల్లాలో 21 వాగులు 54 గ్రామాల రహదారులకు అనుసంధానమై ఉన్నాయని వాటి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఆర్బిసి, తెలుగు గంగ, కెసి కెనాల్ తదితర సాగునీటి కాలువలపై సరైన ట్రాక్ ఏర్పాటుతో పాటు వాగుల బండ్ పటిష్టతపై ఇరిగేషన్ అధికారులు నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టులలోని మెకానికల్ గేట్స్ ఎప్పటికపుడు తనిఖీ చేయాలన్నారు. రహదారులకు మధ్యలో ఉన్న వాగులపై ఆర్ అండ్ బి సంబంధించి 57, పంచాయతీరాజ్ సంబంధించి 30 కాజ్ వే లు వున్నాయని వాటిని పరిశీలించి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 80 ఆటోమేటెడ్ వాతావరణ కేంద్రాలపై ఎప్పటికపుడు తనిఖీ చేసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. హార్టికల్చర్ కు సంబంధించి బండ్ ప్లాంటేషన్ పై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి 130ఎంఐ ట్యాంకుల్లో ఫిషింగ్ చేస్తున్నారని సదరు ఎంఐ ట్యాంకులకు ఉపాధి హామీ క్రింద వాటిని బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సంగమేశ్వరం నుండి తెలంగాణ వైపు బోట్ల ద్వారా ప్రజా రవాణా జరుగుతుందని వాటికి సంబంధిత శాఖల నుండి అనుమతి ఉండేలా చూడాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి నిర్మిస్తున్న నీటి తొట్లను నాణ్యతతో నిర్మించాలని అందులో నిత్యం పశువులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా గోగ్రాసము అందుబాటులో ఉంచుకోవాలన్నారు.
విద్యుత్ కు సంబంధించి హెవీ గేజ్ వచ్చినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వబ్ల్యూఎస్ కు సంబంధించి చిన్న నీటి సమస్య కూడా తలెత్తకుండా సరైనా సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో త్రాగు నీటి ఇబ్బంది లేకుండా ఆర్డీఓలు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకులు కూడా ఎప్పటికపుడు పూర్తి స్థాయిలో నింపుకుంటూ, క్లీనింగ్ కూడా తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డిడిఎఫ్ కన్సల్టెన్సీ ప్రైవేటు లిమిటెడ్ వారిచే డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ తయారీ చేసి ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో విపత్తు నిర్వహణ ప్రణాళిక తయారీకి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబందించిన అధికారులను సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో చర్చించిన అంశాలు మండల స్థాయిలో తెలిసేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిలు, డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 27,203 మట్టి ఇళ్లు ఉన్నాయని వర్షాల వల్ల కూలిపోయే ప్రమాదం ఉంటుందని అందులో ఎక్కువ శాతం బనగానపల్లెలో 6 వేల వరకు మట్టి ఇళ్లు ఉన్నాయని, అందులో ఉన్న వారికి అర్హత మేరకు ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com